“నిశ్చయంగా అల్లాహ్ మీ కొరకు మూడు విషయాలను ఇష్టపడతాడు, మరియు మూడు విషయాలను అసహ్యించుకుంటాడు

అబూ హురైరాహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం)
ఈ విధంగా పలికినారు: “నిశ్చయంగా అల్లాహ్ మీ కొరకు మూడు విషయాలను ఇష్టపడతాడు, మరియు మూడు విషయాలను అసహ్యించుకుంటాడు మీకొరకు ఇష్టపడేవి: మీరు ఆయనను మాత్రమే ఆరాధించుట; దేనినీ మరియు ఎవరినీ మీరు ఆయనకు సమానులుగా నిలబెట్టకుండుట; మరియు మీరు ఆయన
త్రాటిని బలంగా పట్టుకుని కలిసికట్టుగా ఉండుట, మరియు విడిపోకుండా ఉండుట; ఆయన మీ
కొరకు అసహ్యించుకునే విషయాలు: వ్యర్ధ సంభాషణ (పోసుకోలు మాటలు); అడుక్కొనుట, లేదా
అతిగా ప్రశ్నించుట; మరియు సంపదను వ్యర్ధముగా ఖర్చు చేయుట. [ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు:]

ఈ హదీథులో ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేస్తున్నారు: నిశ్చయంగా అల్లాహ్ తన దాసుల నుండి మూడు లక్షణాలను ఇష్టపడతాడని మరియు వారిలో మూడు లక్షణాలను ఇష్టపడడు అని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) మనకు తెలియజేశారు. వారు ఆయన ఏకత్వాన్ని ధృవీకరించుట మరియు ఆయనతో దేనినీ సమానులుగా చేయకుండా ఉండుట; వారు అల్లాహ్ యొక్క నిబంధనకు, ఖురాన్కు మరియు ఆయన ప్రవక్త (స) సున్నత్కు కట్టుబడి ఉండుట మరియు వారు ముస్లిం సమాజం నుండి విడిపోకుండా ఐకమత్యంగా ఉండుట. ఆయన వారి కొరకు ఇష్టపడని విషయాలు: వారికి సంబంధం లేని విషయాల గురించి పనికిమాలిన మాటలు మాట్లాడటం; జరగని విషయాల గురించి ప్రశ్నించడం; ఇతరుల వద్ద ఉన్న దానిని గురించి, ఉదా: డబ్బును గురించి, లేదా అవసరం లేని వాటిని ప్రజల నుండి అడగడం; (అంటే అవసరం ఉన్నా లేకపోయినా అడుక్కొనుట, బిచ్చమెత్తుట); లేదా దేనిగురించైనా అతిగా ప్రశ్నించుట; డబ్బును వృధా చేయడం, దాని చట్టబద్ధమైన ఉపయోగాలకు భిన్నంగా ఖర్చు చేయడం మరియు సంపదను నష్టానికి గురి చేయడం.

https://sunnah.global/hadeeth/te/show/66236